ఇళ్ల మధ్యే మురుగు నీరు

- వ్యర్థాల ముంపులో కాలనీ
- ముక్కుపుటాలు అదరగొడుతున్న దుర్గంధం



భగత్‌సింగ్‌నగర్‌లో రోడ్లపై పారుతున్న మురుగునీరు

హుడాకాంప్లెక్స్: అధికారుల పర్యవేక్షణ లోపించడంతో అక్రమార్కుల ఆగడాలకు అంతు లేకుండా పోయింది. నగరంలో అనేక ప్రాంతాల్లో మ్యాన్‌హోళ్లు, నాలాలు ఆక్రమణకు గురవుతున్నాయి. మ్యాన్‌హోళ్లపై బాత్‌రూమ్‌లు, ఇతర నిర్మాణాలు వెరసి మురుగునీటి కాల్వలను మట్టితో ముంచేశాయి. పూడికతీసే అవకాశం కూడా లేకపోవడంతో దారుల గుండా డ్రైనేజీ నీరు ఏరులై ప్రవహిస్తున్నాయి. మురుగునీటి నుంచి వెలువడే దుర్గంధంతో స్థానికుల ముక్కుపుటాలు అదురుతున్నాయి. ఇంట్లో నుంచి బయటికి రావాలంటేనే జనం రోతగా భావిస్తున్నారు.

మ్యాన్‌హోళ్ల ఆక్రమణతో..

సరూర్‌నగర్ డివిజన్ భగత్‌సింగ్‌నగర్ కాలనీలో మురుగునీటి కాల్వలపై ఏళ్ల క్రితమే అక్రమ నిర్మాణాలు వెలిశాయి. కబ్జాదారులు వీటిపై పలు నిర్మాణాలు చేపట్టి నీటి ప్రవాహానికి అడ్డుకట్ట వేశారు. పైపుల్లో పేరుకుపోయిన మట్టి, ఇతర వ్యర్థాలను తీసే అవకాశం లేకుండా చేశారు. చాలా చోట్ల మ్యాన్‌హోళ్లు కనుమరుగవగా ఉన్నవి కూడా మురుగునీటితో ఉప్పొంగుతున్నాయి. ప్రధాన రహదారులపైకి ఈ నీరు వచ్చి చేరుతుండటంతో పాదచారులతో పాటు వాహనదారులు ఇబ్బంది పడుతున్నారు. ఈ నీటి నుంచి వెలువడే దుర్గంధాన్ని తట్టుకోలేక ముక్కు మూసుకుంటున్నారు. ఈగలు, దోమలు వ్యాప్తి చెంది డెంగీ, మలేరియా, డయేరియా వంటి సీజనల్ వ్యాధుల బారిన పడుతున్నారు.

“ అధికారుల నిర్లక్ష్యం

పూడుకుపోయిన పైపులైన్లను పునరుద్ధరించాల్సిందిగా ఇప్పటికే జీహెచ్‌ఎంసీ, సీవరేజ్ వాటర్‌వర్క్స్ అధికారులను కోరాం. బడ్జెట్‌ను సాకుగా చూపించి పనులు వాయిదా వేస్తున్నారు. ఎప్పటికప్పుడు ఆయా మ్యాన్‌హోళ్లలో పూడికను తీయాల్సి ఉన్నా పట్టించుకోవడం లేదు. అధికారుల నిర్లక్ష్యం వల్ల స్థానికులు ఇబ్బంది పడాల్సి వస్తోంది.

– ఆకుల శ్రీవాణి, కార్పొరేటర్, సరూర్‌నగర్



బడంగ్‌పేట చౌరస్తాలో ధర్నా చేస్తున్న బీఆర్‌ఎస్ నాయకులు

సబితక్క జోలికొస్తే ఊరుకోం

బీఆర్‌ఎస్ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం

బడంగ్‌పేట్: ప్రజల కోసం పనిచేస్తున్న సబితారెడ్డిని కాంగ్రెస్ పార్టీ టార్గెట్ చేసి అవమానించడాన్ని వ్యతిరేకిస్తూ గురువారం బీఆర్‌ఎస్ కార్పొరేషన్ అధ్యక్షుడు రామిడి రాంరెడ్డి ఆధ్వర్యంలో బడంగ్‌పేట చౌరస్తాలో పెద్ద ఎత్తున నిరసన కార్యక్రమం చేపట్టారు. సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మను దహనం చేశారు. అనంతరం చౌరస్తాలో రాకపోకలు నిలిపివేసి రోడ్డుపై బైఠాయించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ప్రజల బాగుకోసం శ్రమిస్తున్న సబితారెడ్డిపై కుట్ర పన్ని, కక్ష్యసాధింపు చేస్తే చూస్తూ ఊరుకోబోమని హెచ్చరించారు. కాంగ్రెస్ పార్టీని అడుగడుగున అడ్డుకుంటామన్నారు. కాంగ్రెస్ పార్టీకి, రేవంత్‌రెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేశారు. పోలీసులు నాయకులను అరెస్ట్ చేసి మీర్‌పేట పోలీస్‌స్టేషన్‌కు తరలించారు. కార్యక్రమంలో ఫ్లోర్ లీడర్ సూర్ణగంటి అర్జున్, కార్పొరేటర్ ఏనుగు రాంరెడ్డి, నాయకులు వంగేటి లక్ష్మారెడ్డి, భీమిడి జంగారెడ్డి, లిక్కి కృష్ణారెడ్డి, బోయపల్లి శేఖర్‌రెడ్డి, గుర్రం వెంకట్‌రెడ్డి, మాజీ కౌన్సిలర్ దండు గణేశ్, మాధవరెడ్డి, పుట్టగళ్ల సంతోష్, పోరెడ్డి వెంకట్‌రెడ్డి, నందినేని నరేందర్‌రెడ్డి, గౌర సాయి, బాలేశ్‌చారి, మహిళలు ఉన్నారు.

క్లుప్తంగా

బీఎస్‌ఎన్‌ఎల్ సేవలు వినియోగించుకోండి



సరూర్‌నగర్‌లో ర్యాలీ నిర్వహిస్తున్న బీఎస్‌ఎన్‌ఎల్ ఉద్యోగులు

హుడాకాంప్లెక్స్: ప్రైవేట్‌కు దీటుగా ప్రభుత్వ సంస్థలు రాణిస్తున్నాయని బీఎస్‌ఎన్‌ఎల్ డీజీఎం ఎం.నర్సింహులు అన్నారు. గురువారం సరూర్‌నగర్ బీఎస్‌ఎన్‌ఎల్ ఉద్యోగులు హుడాకాంప్లెక్స్ నుంచి కొత్తపేటలోని కార్యాలయం వరకు భారీ ర్యాలీ నిర్వహించి ప్లకార్డుల ప్రదర్శన చేశారు. ఎఫ్‌టీటీహెచ్, హెచ్‌జీ సిమ్‌లను ప్రమోట్ చేశారు. అనంతరం డీజీఎం మాట్లాడుతూ.. ఇతర ప్రైవేటు సెల్‌ఫోన్ సంస్థలకు పోటీగా బీఎస్‌ఎన్‌ఎల్‌ను తీర్చిదిద్దామని,రూ.249లకే 45 రోజులు అన్‌లిమిటెడ్ కాల్స్ చేసుకోవచ్చన్నారు. సెప్టెంబరు నాటికి దేశ వ్యాప్తంగా మెరుగైన 5జీ సేవలు అందిస్తామన్నారు.ఇంటింటికి ఫైబర్ కనెక్షన్ ఇస్తామన్నారు. చాలా తక్కువ టారిఫ్‌తో సురక్షితమైన బీఎస్‌ఎన్‌ఎల్ సర్వీసులను సద్వినియోగం చేసుకోవాలని కోరారు. కార్యక్రమంలో ఏజీఎం రవికిషోర్, ప్రవీణ్‌కుమార్ పాల్గొన్నారు.

విద్యార్థులకు దుస్తుల పంపిణీ



హెచ్‌ఎం పంపణీ చేసిన దుస్తులతో విద్యార్థులు

తుక్కుగూడ: మున్సిపాలిటీ పరిధిలోని ఇమామ్‌గూడ ప్రాథమిక పాఠశాల హెచ్‌ఎం లక్ష్మీకుమారి విద్యార్థులకు తన సొంత ఖర్చులతో ఏకరూప దుస్తులు పంపిణీ చేసి దాతృత్వాన్ని చాటుకుంది. ఆమె రోజు నగరంలోని సైదాబాద్ నుంచి ఇమామ్‌గూడ వరకు ఆర్టీసీ బస్సులో ప్రయాణం చేస్తుంది. రాష్ట్ర ప్రభుత్వం మహాలక్ష్మి పథకం కింద మహిళలకు ఉచిత బస్సు ప్రయాణ సౌకర్యం కల్పించడంతో ఆమె రోజు ఖర్చుచేసే కిరాయి డబ్బులతో పాఠశాలల్లో ఉన్న 70 మంది విద్యార్థులకు తెల్లటి దుస్తులను గురువారం అందజేశారు. ఈ సందర్భంగా ఆమె మాట్లాడుతూ.. విద్యార్థులకు భవిష్యత్‌లో కూడా తనవంతు సాయం చేస్తానన్నారు.

సుప్రీం తీర్పుపై హర్షం

బీఆర్‌ఎస్ ఫ్లోర్ లీడర్ అర్జున్



బడంగ్‌పేట్: ఎస్సీ వర్గీకరణపై సుప్రీం కోర్టు తీర్పు ఇవ్వడం చాలా సంతోషమని బడంగ్‌పేట్ మాజీ సర్పంచ్, బీఆర్‌ఎస్ ఫ్లోర్ లీడర్ సూర్ణగంటి అర్జున్ అన్నారు. ఈ సందర్భంగా గురువారం విలేకరులతో మాట్లాడుతూ.. మాదిగ దండోరా వ్యవస్థాపకులు మంద కృష్ణ మాదిగ 30 ఏళ్ల పోరాట ఫలితమూ ఈ తీర్పు అన్నారు. ఏబీసీడీ వర్గీకరణ రాష్ట్రాల పరిధికి వదిలివేయడం సుభ సూచికమన్నారు. అధికార పార్టీ కాంగ్రెస్‌కు ప్రతిపక్షమై బీఆర్‌ఎస్‌తో పాటు బీజేపీ ఇతర పార్టీలు, సంఘాలు కూడా సంపూర్ణ మద్దతు ఇస్తామన్నారు. రేవంత్‌రెడ్డి స ర్కారు ఎబీసీడీ వర్గీకరణ చేసి ప్రస్తుతం వేసి న నోటిఫికేషన్లు, ప్రకటించిన ఉద్యోగాల నియామకాల్లో మాదిగ నిరుద్యోగుల యువతకు అండగా ఉండాలని కోరారు. 30 ఏళ్లుగా అలుపెరగని పోరాటం చేసిన మందకృష్ణ మాదిగకు ప్రత్యేక ధన్యవాదాలు తెలిపారు. మాదిగలకు జరుగుతున్న అన్యాయాన్ని నిక్కచ్చిగా గుర్తించి విలువైన తీర్పు నిచ్చిన సుప్రీంకోర్టు న్యాయమూర్తులకు అభినందనలు తెలిపారు.

బీఆర్‌ఎస్ నాయకుల ముందస్తు అరెస్టు



పోలీసుల అదుపులో బీఆర్‌ఎస్ నాయకులు

తుక్కుగూడ: కందుకూరు మండలంలోని మీర్‌ఖాన్‌పేటలో గురువారం సీఎం రేవంత్‌రెడ్డి పర్యటన నేపథ్యంలో ముందస్తుగా నేతలను అరెస్టు చేశారు. తుక్కుగూడ మున్సిపాలిటీకి చెందిన పలువురు బీఆర్‌ఎస్ నాయకులను పోలీసులు అరెస్టు చేసి పహాడీషరీఫ్ ఠాణాకు తరలించారు. అరెస్టయిన వారిలో పార్టీ మున్సిపల్ అధ్యక్షుడు లక్ష్మయ్యయాదవ్, కౌన్సిలర్ రవినాయక్, స్యామెల్ రాజు, బుచ్చిరెడ్డి, ప్రవీణ్, అన్వేష్ తదితరులు ఉన్నారు.



మహేశ్వరం: సంబురాలు చేసుకుంటున్న ఎమ్మార్పీఎస్ నాయకులు

సుప్రీం కోర్టు తీర్పు హర్షణీయం

ఎంఎస్‌పీ జిల్లా అధ్యక్షుడు రావుగళ్ల బాబు మాదిగ

మహేశ్వరం: ఎస్సీ, ఎస్టీ రిజర్వేషన్ల వర్గీకరణపై సుప్రీం కోర్టు ఇచ్చిన తీర్పు హర్షణీయమని మహాజన సోషలిస్టు పార్టీ(ఎంఎస్‌పీ) జిల్లా అధ్యక్షుడు రావుగళ్ల బాబు మాదిగ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలో బీ.ఆర్.అంబేడ్కర్, జగ్జీవన్ రామ్ చౌరస్తాలో ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో మిఠాయిలు పంచుతూ, టపాసులు పేల్చి సంబురాలు నిర్వహించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. ఎస్సీల్లో మాదిగ, ఉప కులాలు ఉద్యోగ, ఉపాధి రంగాల్లో అవకాశాలు కోల్పోతున్నారని మంద కృష్ణ మాదిగ ఎమ్మార్పీఎస్ ఉద్యమానికి శ్రీకారం చుట్టారన్నారు. ఎస్సీల ఏబీసీడీల వర్గీకరణ కోసం మంద కృష్ణ మాదిగ గత 30 ఏళ్ల పాటు ఉద్యమాన్ని చేశారన్నారు. మాదిగల చిరకాల కల నెరవేరిందన్నారు. విద్య, ఉద్యోగాల్లో రిజర్వేషన్ల కోసం ఎస్సీ వర్గీకరణ అవసరం సమర్థనీయమని తెలుపుతూ సుప్రీంకోర్టు తీర్పు రావడం హర్షణీయమన్నారు. తుక్కుగూడ మున్సిపాలిటీలోని రావిర్యాలలో మాదిగలు అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి స్మరించుకున్నారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు బక్కని రవి మాదిగ, కృష్ణ మాదిగ, ప్రశాంత్, జంగయ్య, నవీన్, అర్జున్, రవి, మనోహర్, మహేందర్, ప్రకాష్, జగన్, యాదగిరి పాల్గొన్నారు.

కందుకూరు: ఏబీసీడీ వర్గీకరణకు సుప్రీం కోర్టు ధర్మాసనం అంగీకరించిచడంతో గురువారం ఎమ్మార్పీఎస్ ఆధ్వర్యంలో కందుకూరులో సంబురాలు నిర్వహించారు. అంబేడ్కర్ విగ్రహానికి పూలమాలలు వేసి ఘనంగా నివాళులర్పించారు. అనంతరం చౌరస్తాలో కేక్ కట్‌చేసి స్వీట్లు పంచారు. కార్యక్రమంలో ఎమ్మార్పీఎస్ నాయకులు జంగయ్య, నర్సింహా, రవి, నాయకులు ఆంజనేయులు, నవీన్, అంబేడ్కర్ యువజన సంఘం నాయకుడు అశోక్ పాల్గొన్నారు.

సీఎం సభకు తరలిన కాంగ్రెస్ శ్రేణులు

మహేశ్వరం: కందుకూరు మండలం మీర్కాన్‌పేట్ బేగరి కంచేలో సీఎం రేవంత్‌రెడ్డి చేతుల మీదుగా యంగ్ ఇండియా స్కిల్ యూనివర్సిటీ శంకుస్థాపన కార్యక్రమానికి మహేశ్వరం నియోజకవర్గం నుంచి భారీ ఎత్తున కాంగ్రెస్ శ్రేణులు గురువారం తరలివెళ్లారు. సీఎం, డిప్యూటీ సీఎం, మంత్రులు సభకు వెళ్లే శ్రీశైలం జాతీయ రహదారికిరువైపులా కాంగ్రెస్ నాయకులు స్వాగతం తెలుపుతూ భారీ కటౌట్లు, బ్యానర్లు, ఫ్లెక్సీలు ఏర్పాటు చేశారు. సభకు వెళ్లిన వారిలో రాష్ట్ర అర్బన్ డెవలప్‌మెంట్ చైర్మన్ చల్లా నర్సింహరెడ్డి, మాజీ ఎమ్మెల్యే, కాంగ్రెస్ నియోజకవర్గ ఇన్‌చార్జి కిచ్చన్నగారి లక్ష్మారెడ్డి, తీగల కృష్ణారెడ్డి, పీసీసీ ప్రధాన కార్యదర్శి చిగురింత పారిజాతరెడ్డి, మాజీ జెడ్పీ చైర్‌పర్సన్ తీగల అనితారెడ్డి, పీసీసీ సభ్యులు దేప భాస్కర్‌రెడ్డి, బోధ మాధవరెడ్డి, ఎనుగు జంగారెడ్డి, అమరేందర్‌రెడ్డి, కొరుపోలు రఘుమారెడ్డి, మాజీ జెడ్పీటీసీ బొక్క జంగారెడ్డి, నాయకులు ఇజ్రాయేల్, కాకి ఈశ్వర్, కృష్ణానాయక్, కూన యాదయ్య, కరుణాకర్‌రెడ్డి, శమంత, ప్రభాకర్‌రెడ్డి, వెంకటరమనారెడ్డి, పాండు, జగన్, రాజు నాయక్, యాదయ్య, ప్రశాంత్‌రెడ్డి, మురళీధర్‌రెడ్డి, జైపాల్‌రెడ్డి, రాజు, పాండురంగారెడ్డి, సత్యనా రాయణ ఉన్నారు.

ఏకీకృత సర్వీసులు సాధిస్తాం

పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు గోవర్ధన్ యాదవ్

శంకర్‌పల్లి: ఉపాధ్యాయులకు ఏకీకృత సర్వీసులు సాధించేందుకు నిరంతరం కృషి చేస్తున్నట్లు పీఆర్టీయూ జిల్లా అధ్యక్షుడు గోవర్ధన్ యాదవ్ అన్నారు. గురువారం శంకర్‌పల్లి మండలంలోని పలు పాఠశాలల్లో పీఆర్టీయూ సభ్యత్వ నమోదు కార్యక్రమాన్ని ఆయన ప్రారంభించారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పలు పాఠశాలల్లో ఉన్న ఎస్జీటీ ఉపాధ్యాయులను వెంటనే రిలీవ్ చేయాలని, అదే విధంగా పెండింగ్‌లో ఉన్న ఉపాధ్యాయ సమస్యలను వెంటనే పరిష్కరించాలని ప్రభుత్వాన్ని డిమాండ్ చేశారు. నూతన పెన్షన్ విధానాన్ని రద్దు చేయించాలని కోరారు.

అనుచిత వ్యాఖ్యలు సరికాదు



మహేశ్వరంలో..



హుడాకాంప్లెక్స్: సరూర్‌నగర్‌లో..

మహేశ్వరం: సీఎం రేవంత్‌రెడ్డి మహిళా ఎమ్మెల్యేలు సబితారెడ్డి, సునీతారెడ్డిలకు బహిరంగంగా క్షమాపణ చెప్పాలని బీఆర్‌ఎస్ మండల అధ్యక్షుడు అంగోత్ రాజునాయక్ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలో మహిళా ఎమ్మెల్యేలను అవమానించిన సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కల దిష్టిబొమ్మలను వారు దహనం చేసి నిరసన తెలిపారు. కార్యక్రమంలో మహేశ్వరం పీఏసీఎస్ వైస్ చైర్మన్ వెంకటేశ్వర్‌రెడ్డి, మాజీ పీఏసీఎస్ చైర్మన్ పి.అంబయ్యయాదవ్, రాజునాయక్, దయ్యాల శ్రీనివాస్, దేవులానాయక్, ప్రభాకర్, అదిల్, రవి, సంజయ్, రవినాయక్, వీరుబాబు, విద్యాకర్‌రెడ్డి, సురేశ్ పలువురు పాల్గొన్నారు.

దెబ్బడగూడలో..

కందుకూరు: మండల పరిధిలోని దెబ్బడగూడలో సబితారెడ్డిపై అసెంబ్లీలో చేసిన వ్యాఖ్యలకు నిరసనగా గురువారం బీఆర్‌ఎస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి దిష్టిబొమ్మ దహనం చేసి నిరసన తెలిపారు. కార్యక్రమంలో మాజీ సర్పంచ్ డి.జంగయ్య, నాయకులు నగేష్, శ్రీనివాస్, అరుణకుమార్, ప్రసాద్ పాల్గొన్నారు.

సీఎం వెంటనే క్షమాపణలు చెప్పాలి

హుడాకాంప్లెక్స్: అసెంబ్లీలో మాజీ మంత్రి, ఎమ్మెల్యే సబితా ఇంద్రారెడ్డిపై ముఖ్యమంత్రి చేసిన అనుచిత వ్యాఖ్యలను నిరసిస్తూ గురువారం సరూర్‌నగర్ మున్సిపల్ కార్యాలయం వద్ద బీఆర్‌ఎస్ కార్యకర్తలు సీఎం దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో నాయకులు దర్పల్లి అశోక్, ఇంటూరి అంకిరెడ్డి, సుశీలరెడ్డి, భాగ్యలక్ష్మీ, సుధా సాలమ్మ, శృతి, బాలరాజుగౌడ్, యాదగిరి పాల్గొన్నారు. అనంతరం అంబేద్కర్‌విగ్రహం వద్ద ప్లకార్డులతో నిరసన వ్యక్తం చేశారు.

స్కిల్ వర్సిటీ ఏర్పాటు అభినందనీయం

పీసీసీ సభ్యుడు దేవ భాస్కర్‌రెడ్డి

మహేశ్వరం: కందుకూరు మండలం మీర్‌ఖాన్‌పేట్‌లో స్కిల్ యూనివర్సిటీ శంకుస్థాపన కార్యక్రమానికి విచ్చేసిన సీఎం రేవంత్‌రెడ్డి, మంత్రి కోమటిరెడ్డి వెంకట్‌రెడ్డిలకు టీపీసీసీ సభ్యుడు దేప భాస్కర్‌రెడ్డి పుష్పగుచ్ఛం అందజేసి స్వాగతం పలికారు. హైదరాబాద్ శివారులో మరో నగరం నిర్మాణం కోసం సీఎం రేవంత్‌రెడ్డి నిరంతరం కృషి చేస్తున్నారని తెలిపారు. నిరుద్యోగ యువతకు ఉద్యోగ ఉపాధి అవకాశాలు కల్పించేందుకు యంగ్ ఇండియా స్కిల్ డెవలప్‌మెంట్ యూనివర్సిటీ ఏర్పాటు చేయడం అభినందనీయమన్నారు.



సీఎంకు పుష్పగుచ్ఛం అందజేస్తున్న దేప

తల్లిపాలే బిడ్డకు శ్రేష్టం

కార్పొరేటర్ భిక్షపతిచారి

మీర్‌పేట: తల్లిపాలే బిడ్డకు ఎంతో శ్రేష్టమైనవని మీర్‌పేట 27వ డివిజన్ కార్పొరేటర్ భిక్షపతిచారి అన్నారు. సిర్లాహిల్స్ అంగన్‌వాడీ కేంద్రంలో గురువారం జరిగిన ప్రపంచ తల్లిపాల వారోత్సవాల్లో కార్పొరేటర్ అక్కి మాధవితో కలిసి భిక్షపతిచారి పాల్గొన్నారు. ఈ సందర్భంగా ఆయన మాట్లాడుతూ.. పుట్టినప్పటినుంచి ఆరునెలల వరకు బిడ్డకు తల్లిపాలే ఇవ్వాలని, గర్భిణులు పోషక విలువలతో కూడిన ఆహారాన్ని తీసుకోవాలని సూచించారు. అనంతరం తల్లిపాల ప్రాముఖ్యత, ముర్రుపాల గురించి అవగాహన కల్పించి, గుడ్లు, బాలామృతం పంపిణీ చేశారు. కార్యక్రమంలో అంగన్‌వాడీ టీచర్ అరుణ, ఎల్.కవిత, సూపర్‌వైజర్ జ్ఞానకుమారి తదితరులు పాల్గొన్నారు.



గర్భిణులు, బాలింతలకు గుడ్లు అందజేస్తున్న కార్పొరేటర్లు భిక్షపతి, మాధవి

ఉపాధి పనుల నిర్వహణపై తనిఖీలు

కొందుర్గు: జిల్లేడ్ చౌదరిగూడ మండలంలోని వివిధ గ్రామాల్లో 2023 ఏప్రిల్ 1వ నుంచి 2024 మార్చి 31వ తేదీ వరకు నిర్వహించిన ఉపాధి హామీ పనులపై సామాజిక తనిఖీ బృందం వారంరోజులుగా గ్రామాల్లో తనిఖీలు నిర్వహించారు. దాదాపు లక్ష రూపాయలు ఖర్చుచేసి తనిఖీలు నిర్వహించినా చిన్నపాటి పొరపాట్లు మినహా ఎలాంటి అవకతవకలు బయటికి రాకపోవడం గమనార్హం. ఈ సందర్భంగా గురువారం చౌదరిగూడలో మండల ప్రజా వేదిక ఏర్పాటు చేశారు. ఎస్‌ఆర్పీ రాఘవులు ఆధ్వర్యంలో డీఆర్పీలు గ్రామాల నివేదికలు చదివి వినిపించారు. గ్రామ పంచాయతీల్లో 7 రకాల రికార్డులు నిర్వహించాల్సి ఉన్నా చాలా గ్రామాల్లో ఈ రికార్డులు నిర్వహించడం లేదని ఎస్‌ఆర్పీ రాఘవులు వెల్లడించారు. రోజ్‌గార్ దివాస్ కార్యక్రమంలో భాగంగా నెలకొకసారి కూలీలకు సమావేశం నిర్వహించాల్సి ఉన్నా, ఎక్కడ కూడా ఈ సమావేశాలు ఏర్పాటు చేయడం లేదన్నారు. ఈ సందర్భంగా డీఆర్‌డీఓ శ్రీలత మాట్లాడుతూ.. ఉపాధిహామీ పనుల్లో అవకతవకలు జరగకుండా అన్ని జాగ్రత్తలు తీసుకోవాలని సూచించారు. కూలీల డబ్బులు నేరుగా వారి ఖాతాల్లోనే జమ చేస్తున్నామన్నారు. సమావేశంలో అడిషనల్ డీఆర్‌డీఓ సుహాసినీ, అంబుడ్స్ పర్సన్ సునీత, ఏపీడీ చరణ్ గౌతమ్, ఎంపీడీఓ ప్రవీణ్‌కుమార్, ఎంపీఓ హన్మంతురెడ్డి, ఏపీఓ ప్రవళిక పాల్గొన్నారు.



మాట్లాడుతున్న డీఆర్‌డీఓ శ్రీలత

బ్రాహ్మణులకు భరోసా కల్పించాలి

షాద్‌నగర్‌రూరల్: రాష్ట్రంలోని బ్రాహ్మణుల సంక్షేమానికి ప్రభుత్వం మరిన్ని నిధులను కేటాయించాలని బ్రాహ్మణ సేవా సమాఖ్య జిల్లా ఉపాధ్యక్షుడు రవిశర్మ అన్నారు. గురువారం రవిశర్మ మాట్లాడుతూ.. రాష్ట్ర ప్రభుత్వం ప్రవేశపెట్టిన 2024–25 ఆర్థిక సంవత్సరానికి గాను ప్రభుత్వం బ్రాహ్మణ పరిషత్‌కు రూ.50కోట్ల నిధులను కేటాయించడం హర్షణీయమన్నారు. బ్రాహ్మణ పరిషత్ సంక్షేమానికి రూ.100 కోట్ల ప్రతిపాదనలను పంపించామని, ప్రభుత్వం రాష్ట్ర ఆర్థిక బడ్జెట్‌లో కేవలం రూ.50కోట్లను మాత్రమే ప్రవేశపెట్టిందన్నారు. బ్రాహ్మణ సమాజం రూపకల్పనలో ప్రభుత్వం భాగస్వామ్యం కావాలన్నారు. సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి, బ్రాహ్మణ సామాజిక వర్గానికి చెందిన మంత్రి దుద్దిళ్ల శ్రీధర్‌బాబు బ్రాహ్మణ సమాజంపై చొరవచూపి బ్రాహ్మణ కార్పొరేషన్‌ను ఏర్పాటుచేసి బ్రాహ్మణులకు భరోసాను కల్పించాలని కోరారు.

సబితారెడ్డి కాంగ్రెస్ ద్రోహి



మహేశ్వరంలో సబితారెడ్డి దిష్టిబొమ్మ దహనం చేస్తున్న నాయకులు



బడంగ్‌పేట్: ఎమ్మెల్యే దిష్టిబొమ్మ దహనం చేస్తున్న కాంగ్రెస్ శ్రేణులు

- అసెంబ్లీలో కన్నీళ్ల డ్రామాలు ఎవరూ నమ్మరు
- కాంగ్రెస్ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సబితారెడ్డి దిష్టిబొమ్మ దహనం

మహేశ్వరం: సబితారెడ్డి కాంగ్రెస్ పార్టీకి ద్రోహం చేసి మంత్రి పదవి కోసం కన్నతల్లిలాంటి పార్టీని వదిలి వెళ్లి మోసం చేసిందని కాంగ్రెస్ సీనియర్ నాయకుడు, మాజీ ఎంపీపీ కొరుపోలు రఘురెడ్డి, మాజీ మండల అధ్యక్షుడు కాకి ఈశ్వర్ ముదిరాజ్ పేర్కొన్నారు. గురువారం మండల కేంద్రంలోని కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో ఎమ్మెల్యే సబితారెడ్డి సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం మల్లు భట్టి విక్రమార్కలను విమర్శించడాన్ని నిరసిస్తూ ఆమె దిష్టిబొమ్మను దహనం చేసి నిరసన తెలిపారు. కాంగ్రెస్ పార్టీ ద్వారా అన్ని పదవులు అనుభవించి కన్నతల్లిలాంటి కాంగ్రెస్ పార్టీనే విమర్శించడం తగదన్నారు. అసెంబ్లీలో సీఎం రేవంత్‌రెడ్డి ఎవరి పేరు పెట్టి విమర్శలు చేయలేదని, కావాలని తననే అన్నట్లు సబితారెడ్డి డ్రామాలు ఆడుతున్నారన్నారు. సీఎం రేవంత్‌రెడ్డిని ఏకవచనంతో మాట్లాడడం సరినది కాదన్నారు. అంతకుముందు సబితారెడ్డికి వ్యతిరేకంగా నినాదాలు చేసి ఆమె దిష్టిబొమ్మను దహనం చేశారు. కార్యక్రమంలో నాయకులు మల్లేశ్‌యాదవ్, కూన యాదయ్య, ఆవుల యాదయ్య, ప్రశాంత్‌రెడ్డి, అంధ్యా నాయక్, అల్లె కుమార్, నేనావత్ రాజునాయక్, అంజయ్య, సేవ్యానాయక్, జంగయ్య, రాజేందర్ పలువురు పాల్గొన్నారు.

మన్సాన్‌పల్లి చౌరస్తాలో..

మండల పరిధిలోని మన్సాన్‌పల్లి చౌరస్తాలో కాంగ్రెస్ పార్టీ ఆధ్వర్యంలో సీఎం రేవంత్‌రెడ్డి, డిప్యూటీ సీఎం భట్టి విక్రమార్కలపై అనుచిత వ్యాఖ్యలు చేసిన ఎమ్మెల్యే సబితారెడ్డి దిష్టిబొమ్మను గురువారం కాంగ్రెస్ నాయకులు దహనం చేసి నిరసన తెలిపారు. కార్యక్రమంలో నాయకులు అవుల యాదయ్య, పెండ్యాల బాల్‌రాజ్, రాజేందర్, అంజయ్య, ప్రసాద్, భాస్కర్ పలువురు పాల్గొన్నారు.

ప్రజల మధ్య చిచ్చుపెట్టేందుకే వచ్చింది

బడంగ్‌పేట్: కాంగ్రెస్ పార్టీలో మంత్రి పదవులు, రాజభోగాలు అనుభవించి అదే కాంగ్రెస్ పార్టీ నాయకులపై నిందలు మోపి, కక్ష్యగట్టి అవమానిస్తున్నారని కన్నీళ్లు పెట్టుకుంటే ప్రజలు ఎవరూ నమ్మే స్థితిలో లేరని మేయర్ చిగురింత పారిజాత నర్సింహారెడ్డి సబితారెడ్డిపై ధ్వజమెత్తారు. గురువారం ముఖ్యమంత్రి రేవంత్‌రెడ్డిపై అనుచిత వ్యాఖ్యలు చేసిన సబితారెడ్డిని నిరసిస్తూ బడంగ్‌పేట్ చౌరస్తాలో సబితారెడ్డి దిష్టిబొమ్మను కాంగ్రెస్ శ్రేణులు దహనం చేశారు. కార్యక్రమంలో పార్టీ అధ్యక్షుడు బోయపల్లి గోవర్ధన్‌రెడ్డి, ఫ్లోర్ లీడర్ వంగేటి ప్రభాకర్‌రెడ్డి, కార్పొరేటర్ సుదర్శన్‌రెడ్డి, బాలునాయక్, నాయకులు రాళ్లగూడం శ్రీనివాస్‌రెడ్డి, ఎర్ర జైహింద్, ఎస్సీ సెల్ రాష్ట్ర ఉపాధ్యక్షుడు బాల్‌నింగని జంగయ్య, నవారు మల్లారెడ్డి, గుడ్ల శ్రీనివాస్, గట్టు బాలకృష్ణ, అశోక్, రాకేశ్, శ్రీరాములు, విజయ్‌కుమార్, కుమార్, సుభాన్‌యాదవ్, ఐలమ్మ, భాస్కర్, మహిళలు తదితరులు ఉన్నారు.